ఆత్మసంబంధమైన కట్టడపురాయి నెం.122

# నీవు ఆయన ఆలోచనలను తలంచుట ప్రారంభించినపుడు

## (When You Begin to Think His Thoughts)

సామెతలు 23:7 “అతడు తన హృదయములో ఆలోచించిన రీతిగానే, అతడుంటాడు”.. “For as he thinketh in his heart, so is he”. ఇప్పుడు, ఇక్కడ సంభవించునది అదియే. ఒక మనిషి బయటకు

ప్రారంభమైనపుడు, అతడు వేదాంత పాఠశాలలకు వెళతాడు. మరియు అతడు సంఘము నుండి మరొక సంఘమునకు వెళతాడు, మరియు ఇది సత్యము కలిగి యున్నదో, లేక అది సత్యము కలిగియున్నదో అని ఆశ్చర్యపోతాడు. నీవు తప్పక అది ఎన్నడూ చేయరాదు. నీవు నీయొక్క సభ్యత్వమును తప్పక పరలోకపు జీవగ్రంథములో యుంచాలి (లూకా 10:17-20). మరియు అక్కడ అది శాశ్వతముగా యుంటుంది.

ఇప్పుడు, సంఘములన్నియూ, క్రైస్తవసంఘములు మంచి అర్ధములను కలిగి యున్నవి, వారిలో ప్రతి ఒక్కరూ, వారిలో ప్రతి ఒక్కరూ సత్యమును కలిగియున్నారని నేను నమ్ముచున్నాను. మరియు ఇప్పుడు, వారు సత్యమునంతా కలిగిలేరని చెప్పుటకు ప్రయత్నించుట నా భావము కాదు. నిశ్చయముగా, యేసుక్రీస్తు దేవుని యొక్క కుమారుడని వారు నమ్మిని యెడల, అది సత్యమైయున్నది. ఆమెన్.

ఇప్పుడు, అయితే ఒక మనిషి ఏమిచేస్తాడు, ఏదో కొంచెము విని, అతని యొక్క పత్రాలతో కదిలివెళుతూ యుంటాడు. నీ పత్రాలను కదుపుతూ నీవు ఎన్నడూ క్రీస్తును కనుగొనలేవు. నీవు నీయొక్క తలంపులను కదపవలసియున్నది (యెషయా 55:8-9). నీవు నీ యొక్క తర్కమునుండి దూరముగా వెళ్ళి, నీసొంత ఆలోచనా విధానము నుండి నీ యొక్క తలంపులను, దేవుడు ఏమి ఆలోచిస్తున్నాడో దానివైపు, నీ తలంపులను మార్చాలి. “క్రీస్తు యేసులో యున్న మనసును మీరును కలిగి యుండుడి (ఫిలిప్పీ 2:5) మరియు అప్పుడు నీవు ఆయన యొక్క తలంపులను తలంచినపుడు, నీవు ఆయన జీవించిన జీవితమును జీవిస్తూ, ఆయన చేసిన

కార్యములను చేస్తావు. నా భావమును నీవు చూశావా? ఇప్పుడు అది నీవు కాదు; అది క్రీస్తుయై యున్నాడు (కొలస్సీ 1:26-28) (1)

ఇంకను మానసికమైన ఆలోచన ద్వారా స్త్రీలు మరియు పురుషులు మంచి జీవితాన్ని జీవిస్తారు. కాని నిజమైన దాగుచోటు హృదయములోయైయున్నది. క్రీస్తులో దాచబడి యున్నది. (కొలస్సీ 3:1-4), మరియు పరిశుద్ధాత్మయైన క్రీస్తు హృదయము లోనికి వచ్చినపుడు,

ఆయన నీ యొక్క సహనము ద్వారా, ఆయన నీలో యున్నాడు, మరియు నీ ద్వారా ఆయన యొక్క సొంత జీవితమును, ఆయన సొంత చిత్తము ద్వారా, ద్వారా జీవించుచున్నాడు. హల్లెలూయ.

అది భయంకరముగా యుంటుందని నాకు తెలుసు, కాని అది సత్యము. నీవు ఎంతగాఆయనకు లోపర్చబడ్డావంటే, అది క్రీస్తే నీ ద్వారా ఆయన మాట్లాడే మాటలను మాట్లాడుచున్నాడు. నీ ద్వారా ఆయన తలంచే తలంపులను ఆయన నీ ద్వారా నీ తలంచుచున్నాడు. నీ ద్వారా ఆయన చేయగోరు వనులను చేస్తాడు. నీవు లోపరచబడినవాదవై, విశ్రమించుచున్నావు (హెబ్రీ 4:1-11)

ఎలాంటి ప్రతిష్టించబడిన ఒక క్రైస్తవుని చక్కని జీవితము: లోపరచబడినది. క్రీస్తు నీ ద్వారా పనిచేయుచున్నాడు. (2) మనము తప్పక దానిలోనికి కొంచెము ఇది కూడా కలిగియుండవలెనని భావిస్తాము. అయితే నీవు తప్పక దానిలో కలిగి యుండ వలసినది ఏమనగా, నీ సొంత చిత్తమును, నీ సొంత తలంపులను, దేవుని చిత్తమునకు మరియు సర్వశక్తుడైన దేవుని యొక్క ఆలోచనకు లోపరచుటయే, అప్పుడు అది అంతయూ సమాప్తమైనది. అక్కడ యున్నది అంతవరకే కేవలము ఆయన యొక్క వాగ్దానమును తీసుకొనుము, ఇంకా ఏమియూ తలంచవద్దు, దాని ద్వారా నడువు, మరియు మిగిలినదంతయూ దేవుడే చేస్తాడు. (3)

నీవు సంపూర్ణముగా లోబడినపుడు, ఆయన సంపూర్ణముగా వస్తాడు. అయితే నీవు లోబడనంతవరకు ఆయన సంపూర్ణముగా నీలొనికి రాడు లోపరచుకొనుము! నీతలంపులను లొపర్చుము, నీ ఆలోచనలను లోపర్చుము; నీ జీవితమును లో పర్చుము, నీ సమస్తమును లోపర్చుము, నీ గౌరవమునులో పర్చుము, ఇప్పుడు

సమస్తమును ఆయనకి లోపర్చుము, మరియు ఆయనలోనికి వచ్చి నిన్ను తన పరిశుద్ధాత్మతో నింపుతారు. దానిని చేయుటకే ఆయన ఇక్కడ వున్నాడు. ఆయన ఇక్కడ మునుపే ఇద్దరిని ముగ్గురిని తాకియున్నాడు. అక్కడ పరిశుద్ధాత్మ కావలసిన వారు అనేకులు వున్నారు. కేవలము నమ్ముచూ వుండుము! దేవునికి మహిమ! (4)

గమనించండి. మనం గుర్తుంచుకుందాం. మన శరీరములను కూడా ఆయన సృజించి యున్నాడు. అప్పుడు మన శరీరములు ఆయనకి లోబడవద్దా? ఆమేన్, నీ తలంపులను ఆయనకు లోపర్చుము. నీ జీవితమును ఆయనకు లో పర్చుము. అప్పుడు. ఆయన ఏమిచెప్పాడో ఆ శరీరం ఎలా లోబడుతుందో గమనించండి. నీవు ఒక త్రాగుబోతువై యున్నట్లైతే మరియు నీవు త్రాగుడును విడిచిపెట్టలేక పోయినట్లైతే ఆ జీవితమును ఆయనకి లోపర్చుము, మరియు గమనించు, నీవు ఇక ఎంతమాత్రము త్రాగలేవు. నీవు పొగత్రాగుటకు అలవాటుపడిన వ్యక్తివైనట్లైతే మరియు దానిని మానివేయాలని ప్రయత్నించి, దానిని మానలేకపోయినట్లైతే, కేవలము దానిని ఆయనకు లోపర్చుము, అప్పుడు ఏమి సంభవిస్తుందో గమనించు. ఆ శరీరము తిరిగివచ్చి వాక్యమునకు లోబడునట్లుగా ఆయన చేస్తాడు. అవునండీ.. అయితే నీవు తప్పక దానిని ఆయనకు లోపర్చవలసి యున్నది. నీవు తప్పక ఆయనను నమ్మవలసి యున్నది. ఆయన మన శరీరములను తయారు చేసియున్నాడు; అవి ఆయన చిత్తమునకు కూడా లోబడతాయి. మీరు దానిని నమ్ముతారా? నీవు ఒక క్రైస్తవుడవై యున్నట్లైతే నీవు దానిని నమ్మాలి.

నీవు ఏమి చేయుచున్నావో సర్వాంతర్యామియైన దేవుడు ఎరుగును. మరియు నీ తలంపులు సహితం ఆయనకు తెలుసు. ఒకసారి నేను ఒక దర్శనములో యున్నాను. నా ప్రక్కనే నిలబడియున్న ఒక వ్యక్తితో మాట్లాడుచున్నాను. ఆయన తిరిగి అన్నాడు. ఆయన చెప్పాడు. “ఈ భూమిమీద నీ స్వరము ఉన్నంత బిగ్గరగా కంటే నీ తలంపులు పరలోకంలో బిగ్గరగా యుంటాయి”. నీవు ఏమి ఆలోచన చేయుచున్నావో ఆయన ఎరుగును. నీవు నేను యిది చేస్తాను మరియు ఆది చేస్తాను అంటావు. కానీ నీవు చూడు, నీ హృదయాంతరంగములో నీవు బేధముగా తెలుస్తున్నట్లైతే నీవు ఏదో తప్పు చేయుచున్నావు. నీవు తప్పక సరిగ్గా నీవు వున్నట్లుగానే వుండాలి, చూడు, నీవు హృదయములో వున్నట్లుగా, హృదయములో వున్నదానినే తప్పక

నోరు మాట్లాడాలి. చూడండీ? కాబట్టి మనము కనుగొనునది ఏమనగా ప్రజలు దేవునియొక్క సన్నిధిని గ్రహించరు. (6)

యోహాను 1:1,14. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద యుండెను, వాక్యము దేవుడై యుండెను. మరియు వాక్యము శరీరధారియై మనమధ్య నివసించెను...." దేవుడు శరీరధారిగా మనమధ్య నివసిస్తాడు. ఆయన వాక్యమై యున్నాడు.

మాటకు ముందు అది ఒక తలం పైయున్నది, మరియు ఒక తలంపు సృజింప బడవలసి యున్నది. మంచిది. కాబట్టి ఇది మాట ద్వారా పలుకబడినపుడు దేవునియొక్క తలంపులు సృజింపబడతాయి. అది ఒక తలంపుగా ఆయన నీకు హాజరు పర్చినపుడు, ఆయన తలంపులు, అవి నీలో బయలుపర్చబడినవి. నీవు దానిని మాట్లాడు వరకు అప్పుడది యింకను ఒక తలంపుగానే యుంటుంది.

ఆ కారణమును బట్టియే మోషే ప్రార్థించుటకు వెళ్ళి యున్నాడు. (ఆ అగ్నిస్తంభము ఆయన చుట్టూ వున్నది) ఆయన అన్నాడు. "నీవు నీ కర్రను తూర్పు వైపునకు చూపి ఈగలను పిలుపుము. అక్కడ ఈగలు లేవు. కానీ అతడు వెళ్ళి ఆ కర్రను పట్టుకుని, "ఈగలు కలుగును గాక" అని అన్నాడు (నిర్గమ 10 వ అధ్యాయం) యింకను అక్కడ ఏ ఈగలు లేవు. వెనుకకు వెళ్ళాడు, కానీ వాక్యము, దేవునియొక్క తలంపు యిదివరకే పలకబడియున్నది. అది ఒక మాటయైయున్నది, యివుడే అది తప్పక సంభవించవలసి యున్నది.

ఇప్పుడు, యేసయ్య చెప్పినపుడు అక్కడ నీవు చూడలేదా:, "నీవు ఈ కొండతో చెప్పిన యెడల?" (మార్కు 11:23) నేను దానిని చెప్పుటకాదు, కానీ నీవు ఈ కొండతో చెప్పినప్పుడు "ఎత్తబడుము"....

మొదటి విషయం నేను ఊహిస్తాను. మోషే కాలంలో, ఒక పెద్ద పచ్చది ఈగ శబ్దము చేయుట ప్రారంభించింది. మరియు కొద్దిసమయమునకు ఒక గజమునకు ఐదు పౌండ్లు చొప్పున అవి అక్కడ వున్నాయి. చూడండి? అవి ఎక్కడ నుండి వచ్చాయి? దేవుడు వాటిని సృజించియున్నాడు. నీవు దానిని చూచుటలేదా?.

దేవుడు కోరియున్నట్లైతే ఈ రాత్రి ఈ ప్రపంచమును దోమలతో నాశనం చేయగలడు. ఎందుచేత, ఆయన చంద్రుని వరకు ఆ దోమలను ఎక్కించగలడు. ఆయన చేసే ఒకే పని ఏమనగా, కేవలము మాట్లాడుటయే, "చంద్రుని వరకు అక్కడ దోమలు కలుగునుగాక". అప్పుడు అవన్నియూ చంద్రుని వరకు నిండిపోతాయి. ఏ రసాయనములు లేవు లేక అక్కడ ఏదియు లేదు, అవి విస్తరిస్తూ, విస్తరిస్తూ, విస్తరిస్తూ, ముందుకు వచ్చేస్తుంటాయి, చూడండి?

ఆయన కోరినవి ఆయన చేయగలడు. ఆయన దేవుడై యున్నాడు. ఆయన సృష్టికర్త. ఆయన కేవలము చేయవలసినది ఏమనగా దానిని మాట్లాడుటయే. అది నిజము. ఆయన సృష్టికర్తయై యున్నాడు. ఇప్పుడు, ఆయన ఎంత గొప్పవాడై యున్నాడో మనము గ్రహించగలిగినట్లైతే.... చూడండి? ఆయన ఏమిచేయాలని కోరుకుంటాడో దానినే ఆయన చేస్తాడు (కీర్తన 150:6). ఆయన అక్కడ కూర్చుని ప్రజల వైపు చూస్తాడు. ఈ చిన్న విద్యావంతులు చురుకుగా నోరుతెరిచేవారు, అక్కడ దేవుడు లేరని సమస్తమూ చెబుతారు...... ఎందుచేత, అది సరిగ్గా తిరిగి అప్పుడు బాబేలు నొద్ద యున్నట్లుగా యున్నది. (7)

ఒక జన్మ ఒక గందరగోళమై యున్నది. అది ఎక్కడైనప్పటికీ నేను లెక్కచేయను. ఈ మాటను మన్నించండి. కానీ ఒక జన్మ అది ఒక పందుల దొడిలోనైనా అది ఒక గందరగోళమై యున్నది. అది ఒక ఆవు రావడిలోనైనా అది ఒక గందరగోళమై యున్నది.

అది ఒక హాస్పటల్ గదిలోనైనా అది ఒక గందరగోళమై యున్నది. మరియు అది ఒక వేదికనొద్ద అయినా అది ఒక గందరగోళమై యున్నది. అది నీ సొంత ఆలోచనలో క్రుళ్ళిపోవునట్లు చేస్తుంది. అది నీవు సమస్తమును పారవేయునట్లు చేస్తుంది, ఒకప్పుడు నీ హృదయమంతతో ప్రేమించినవాటిని ఆ చిన్న నిమ్మళమైన గుద్దుతో నీవు వాటిని వదిలిపెడతావు. నేను లెక్కచేయను, అది ఒక వీధిమూలన వున్న చిన్న కూటమైనా..

ఇక్కడ మనము పెద్ద కార్యములయందు నమ్మకముంచుతాము. అమెరికా వాసులమైన మనము, మనకు పెద్ద టోపీలు, పెద్దకార్లు, పెద్దసంఘశాఖలు, ఎక్కువ

సిద్ధాంతాలు మరియు సంఘశాఖలో ఎక్కువమంది మనకు కావాలి. మనకు కావలసినవన్నీ పెద్దవే; కానీ దేవుడు చిన్నవాటి కొరకు నిమ్మళమైన స్వరముల వెంబడి వెళ్ళుచున్నాడు (1రాజులు 19:9,16). (8)

యేసు అన్నాడు. "ఒకడు తిరిగి జన్మిస్తేనే కాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". (యోహాను 3:5). "ఒకడు. నన్ను వెంబడించగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని అతని సొంత లోక సంబంధమైన కోర్కెలను వదిలి అతని సిలువనెత్తికొని అతడు నన్ను రోజూ వెంబడించాలి". (లూకా 9:23, 24), సిలువ మరణమునకు, వేదనకు గుర్తుయై యున్నది. "క్రైస్తవుడిగా ఒకడు వుండగోరిన యెడల అతను తన్నుతాను తనసొంత తలంపులను చింపివేసికోవలెను. అతడు తన్నుతాను తనసొంత పనులను చింపివేసి కొనవలయును. అతడు తన్నుతాను ఉపేక్షించుకొని సమస్తమును తన్ను తాను ఉపేక్షించుకొని ఆ ప్రతిష్టించబడిన సిలువను ఎత్తుకొని నన్ను దినదినము వెంబడించ వలెను. నన్ను వెంబడించగోరువాడు అతడు దానిని చేయనిమ్ము: అదే యేసు చెప్పియున్నాడు. (9)

యుగములన్నిటి గుండా క్రిందకు మనుష్యులు దానివైపు చూసి తడబడ్డారు. ఎంతో సూక్ష్మమైనది; కేవలము రక్తమును అంగీకరించుము. నిన్ను నీవు కప్పుకొనలేవు. దేవుడు కప్పే దానిని తీసుకొనుము. నీవు దానిని ఎలా చేయాలో నీవు నేర్చుకొనలేవు. అక్కడ దానిని గూర్చి నేర్చుకొనుట అనునది లేదు, దేవుడు తానే స్వయముగా దానిని చేస్తాడు. అది సహజాతీతమైనది! అది జీవము ద్వారా, దేవుడు కప్పుటయై యున్నది. నీవు దానిని చేయలేవు. నీవు సంఘములలో చేరుట ద్వారా, ఆచారములను తీసుకొనుట ద్వారా, నీవు ఎంత ఎక్కువగా దానిని చేయుటకు ప్రయత్నించినప్పటికిని, ఒక చిరుతపులి తన సొంత మచ్చలను నాకి ఎలా వాటిని తొలగించలేదో, అంతే ఎక్కువగా నీవును నిన్ను నీవు పాపము నుండి కడుగుకొనలేవు. అవునండి. అది ఎంత ఎక్కువగా వాటిని నాకితే, అంత ఎక్కువ ప్రకాశముగా అవి మారతాయి. నీవు తప్పక నీకు నీవుగా, నీ సొంత తలంపులకు చనిపోవాలి. దానిని విడిచిపెట్టుము, పరిశుద్ధాత్ముడే ఆయన యొక్క సన్నిధితో ఆయన యొక్క శక్తితో నిన్ను కప్పునిమ్ము. అదే దేవుని నిర్ణయము. (10)

జీవమును ఉత్పత్తిచేయుటకు అది మరణమును తీసుకొంటుంది. నీవు తప్పక యొక్క సొంత ఆలోచనకు చనిపోవాలి. నీవు తప్పక నీ సొంత వేదాంతమునకు చనిపోవాలి. నీ స్వార్థమునకు, నీ సొంత మానవ మార్గములకు నీవు తప్పక చనిపోవాలి. ఒక నూతన జీవిగా, ఒక నూతనసృష్టిగా నీవు తప్పక తిరిగిపుట్టాలి (2 కొరింథీ 5:17) నీవు అలాగు యుంచుటకు ముందు.... ఒకే సమయములో నీవు రెండుగా యుండలేవు, మరొకదానిలోనికి పుట్టుటకు, నీవు తప్పక ఒకదానికి చనిపోవాలి. అది చిక్కును తెస్తుంది. అది ఒక చిక్కుకు కారణమవుతుంది. అయితే నీవు నూతన జీవమును పొందావు. అది ఏ బేధమును చేస్తుంది? నీవు తప్పక దానిని చేయాలి. (11)

వచ్చి తిరిగి జన్మించండి. వచ్చి చనిపోండి! వచ్చి నీకు నీవు నీయొక్క సొంత తలంపులు క్రుళ్ళిపొమ్ము, మరియు క్రీస్తును లోనికిరానిమ్ము, ఒక నూతన జీవిగా నూరుము. అదే ఆలోచన (గలతీ 6:14-16). (12)

ఈ రోజున, మన హృదయమంతటితో దేవుని నమ్మి, ఆయన యొక్క కుమారుడైన ప్రభువైన యేసును అంగీకరించినపుడు, ఆ విశ్వాసము యదార్థమై యున్నదని దేవుడు గుర్తించి, అప్పుడు ఆయన యొక్క పరిశుద్ధాత్మను వాగ్దానమును తిరిగి క్రిందకు పంపి, విమోచనా దినమువరకు నిన్ను ముద్రించును (ఎఫెసీ 1:13-14బీ ఎఫెసీ 4:30). అది దాని అంతటిలోనుండి గాయమును తీసివేమును, క్రైస్తవ్యములో అక్కడ ఏ వ్యతిరేకమైన తలంపులు లేవు. సమస్తమూ జరిగిపోయిన కాలములో యున్నది. అది ఇది వరకే ముగించబడియున్నది.

స్వస్థత ఒక మనిషి చేయగలుగునదికాదు. అది దేవుడు చేసినదై యున్నది. చూడండి? అది ముగించబడిన ఒక కార్యము. రక్షణ ఒక మనిషి చేయుపనికాదు, అది క్రీస్తు చేయగలిగినదై యున్నది. సంఘము ఏమిచేయగలదు? అది క్రీస్తు ముగించిన కార్యముపై నీ విశ్వాసమై యున్నది, పతనము ద్వారా పడిపోయిన సమస్తమునూ క్రీస్తు కొనుబడిచేసి, ఆయన మరణము యొక్క ప్రాయశ్చిత్తము ద్వారా, కల్వరి నోర్ధ క్రూరమైన హింస పొందుట ద్వారా, దానిని క్రీస్తు తిరిగి విమోచించి యున్నాడు (యోహాను 19:30, కొలస్సీ 2:13-15), మరియు ఆయన సమాధిలో

యుంచబడ్డాడు, మరియు దేవుడు ఆయనను మన నీతీకరణము కొరకు మూడవ దినమున లేపెను (ఎఫెసీ 1:20-23)

ఇప్పుడు దేవుడు యొక్క కుడిపార్శ్వమున కూర్చొండి, మన ఒప్పుకోలుపై విజ్ఞాపనలు చేయుచున్నాడు (రోమా 8:34), లేక అదేమాట "చెప్పుకొనుట" గా తర్జుమా చేయబడినది, నీవు ఎంత ప్రార్ధన చేసినప్పటికి లెక్కకాదు, నీవు ఎంత మొర్రపెట్టినప్పటికి, నీవు ఎంత నిరోధించినప్పటికి, నీవు ఎంత చేసినప్పటికి, అది ఎన్నడూ అంగీకరించబడదు. మొదటగా నీవు దానిని విశ్వాసము ద్వారా, నమ్మి, దానిని ఒప్పుకొని, దానిని అంగీకరించువరకు, దేవుడు నీకు ఏమీ చేయలేదు (హెబ్రీ 4:14-16, హెబ్రీ 2:17-18).

మొదటగా నీవు పనిచేసినప్పుడు, దేవుడు అప్పుడు ఆ మార్గములోనే ఆయన పనిచేస్తాడు, ఏలయనగా ఆయన ముగించిన కార్యమునందలి నీ విశ్వాసపు ఒప్పుకోలు ద్వారా, ఆయన ఒక ప్రధానయాజకుడిగా నీ ఒప్పుకోలుపై విజ్ఞాపనలు చేయుచున్నాడు. దానిలో ఎవరైనా తప్పు కనుగొంటారని నేను నమ్మను. చూడండి? అదే దైవిక స్వస్థతయొక్క ఆధారమైయున్నది. (13)

నిత్యమైన దేవుని యొక్క తలంపులు! నన్ను మిమ్ములను జరగనివ్వండి, "దేవుని యొక్క తలంపులు నిత్యమైనవా?" నీవు దీనిని చూడగలిగినట్లైతే, నీవు ఎన్నో విషయాలు చూస్తావు. దేవుడు సత్తువలోను ప్రవర్తనలోను రెండింటిలో మారనివాడైయున్నాడు. దేవుడు తన యొక్క సామర్ధ్యములలో అనంతుడైయున్నాడు, కాబట్టి అందుచేత, ఆయన దేవుడుగా తప్పక సర్వజ్ఞానిగాయుండాలి. ఆయన సలహా తీసుకొనుట లేదు, లేక ఏ సమయములోనైనా, ఆయన తన జ్ఞానమునకు ఏమియు కలుపుటలేదు. ఆయన తన జ్ఞానమునకు ఏదైనా కలిపినట్లైతే, అప్పుడు ఆయన సర్వజ్ఞాని కాదు. మన శ్రేష్ఠమైనరీతిలో, కొన్నిసార్లు ఆయన అలా యుంటాడని మనము చెప్పగలమా? అయితే అది లేఖనానుసారమైనది కాదు.

ఆయన సర్వజ్ఞుని, దేనిని గూర్చియు ఎన్నడూ ఆయనకు ఏవిధమైన క్రొత్త తలంపు రాదు. కారణమేమనగా ఆయన ఎల్లప్పుడు ఆయనకు యుండియున్న తలంపులనే కలిగి యున్నాడు, ఎల్లప్పుడు వాటినే కలిగి యుంటాడు, మరియు ఆది

నుండి అంతము వరకు ఆయన సమస్తమును ఎరిగియున్నాడు. కారణము ఆయన దేవుడై యున్నాడు. ఆవిధముగా దేవునియొక్క తలంపులన్నియూ నిత్యమై యున్నవి. అవి నిజమై యున్నవి. అవి కేవలము ఒక మనిషివలె, ఒక మనిషి ఒక నమూనాను గీచి మరియు ఒక రోజు దాని. సారమును ఒక రూపములోనికి అనువాదము చేయుట వలె యుండదు. ఎందుకంటే అవి ఇదివరకే నిజమైనవి, నిత్యమైనవి, మరియు దేవునిలో భాగమైయున్నవి.

చూడండి, ఇది ఎలా పనిచేయుచున్నదో. దేవుడు ఆదాము కొరకు తనయొక్క తలంపులను కలిగియున్నాడు. ఆదాము, ఆయన తలంపులుగా, అయితే ఇంకనూ అవి వ్యక్తబడలేదు.

కీర్తన 13:15-16 ఒక చిన్న ఆలోచనను మీకు ఇస్తుంది. "నేను రహస్యముగా పుట్టినవాడు. భూమియొక్క అగాధ స్థలములలో విచిత్రముగా నిర్మించబడిననాడు నాకు కలిగిన యెముకలను నీకు మరుగై యుండలేదు. నాకు పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను.

నియమింపబడిన దినములలో ఒకటైనను కాకమునుపే నా దినములన్నియూ నీ గ్రంథములో లిఖితములాయెను దేవా, నీ తలంపులు నాకెంత ప్రియమైనవి".

అది ఆదాము గురించి వ్రాయబడలేదు, కాని ఆ తలంపులు ఆయన యొక్క మనస్సులో యున్నవని నీకు ఒక ఆలోచనను మరియు జ్ఞాపకమును ఇస్తుంది, మరియు ఆ తలంపు నిత్యమైయున్నది మరియు అది వ్యక్తపర్చబడవలసి యున్నది. కాబట్టి నేలమంటి నుండి ఆదాము రూపించబడినపుడు, అతని ఆత్మసంబంధమైన జీవి దేవునిచేత సృజింపబడయున్నది. అప్పుడు ఆదాము వ్యక్తపర్చబడిన ఆయన యొక్క తలంపుగా మారాడు, మరియు ఆ నిత్యమైన తలంపులు ఇప్పుడు ప్రత్యక్షపర్చబడ్డాయి.

శతాబ్దములగుండా క్రిందవరకు మనము వెళ్ళవచ్చు. మనము ఒక మోషేను కనుగొంటాము, ఒక యిర్మీయా, ఒక బాప్తిస్మమిచ్చు యోహాను, వీరిలో ప్రతిఒక్కరూ, దేవుని యొక్క నిత్యమైన తలంపులయై యుండి, దానియొక్క ఋతువులో వ్యక్తపర్చబడ్డారు. అప్పుడు మనము లోగోసియైన యేసునొద్దకు వద్దాము. ఆయన పరిపూర్ణమైన మరియు

సంపూర్ణమైన వ్యక్తపర్చబడిన తలంపై యున్నాడు. మరియు ఆయన దేవునియొక్క వాక్యముగా తెలియపడ్డాడు. ఆయన ఏమిటి అనగా, ఆయన అదేయై యున్నాడు, మరియు ఎల్లప్పుడు అలాగునే యుంటాడు.

ఇప్పుడు దానిని అది చెపుతుంది. "ఆయన ఆయనలో (యేసు) జగత్తువునాదికి ముందే ఎన్నుకొన్నాడు". (ఎఫెసీ 1:3-4). దాని భావమేమనగా, మనము తిన్నగా దేవుని యొక్క తలంపులలో, ఆయన మనస్సులో జగత్తుపునాదికి ముందే యున్నాము. అది నిత్యమైన నాణ్యతను ఎన్నుకొనబడినవారికిస్తుంది. నీవు దానినుండి దూరముగా వెళ్ళిపోలేవు.

కాని ముందు కొనసాగుటకు, ఈ ఎన్నుకొనబడినవారు, వారి యొక్క ఋతువులో శరీరములో వ్యక్తపర్చబడవలసిన, దేవుని యొక్క నిత్యమైన తలంపులేకాక, ఈ ఎన్నుకొనబడిన వారే మరొక పేరుతో పిలువబడ్డారు.

రోమా 4:16, "ఈ హేతువుచేతను ఆ వాగ్దానము యావత్సంతతికి, అనగా ధర్మశాస్త్రము గలవారికి మాత్రము కాక అబ్రహాముకున్నట్టి విశ్వాసము గలవారికి కూడా ధృడము కావలెనని, కృపననుసరించినదై యుండునట్లు, అది విశ్వాస మూలమైనదాయెను". రోమా 9:13, "ఇందును గూర్చి నేను యాకోబును ప్రేమించితిని, ఏశావును ద్వేషించితిని అని వ్రాయబడియున్నది". గలతీ 3:16, "అబ్రహామునకున అతని సంతానముకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టే - నీ సంతానమునకును అనెను; సంతానము క్రీస్తు".

రోమా 4:16 ప్రకారము దేవుడు అబ్రహాము యొక్క సంతానమునకు ఒక నిశ్చయమైన వాగ్దానమును ఇచ్చియున్నాడు. మరియు పౌలు తన్నుతాను విశ్వాసులందరిని ఆ హోదాక్రింద యుంచియున్నాడు, కారణము అతడన్నాడు, "అబ్రహాము మన అందరికి తండ్రియైయున్నాడు" తరువాత అతడు ముందుకు వెళుతూ, తన నిర్వచనాన్ని సంకుచితముగాచేస్తూ, ఇంకా గలతీ 3లో దానిని ముగించుచున్నాడు, సంతానమును "అతడు (ఏకవచనముగా) యేసుతో గుర్తింపచేస్తూ, "సంతానపు పిల్లలని, వాగ్దానపు పిల్లలుగాని "ఎన్నిక", తో వెళ్ళు వాగ్దానముగా లేక "దేవుని యొక్క ఎన్నికకగా" లెక్కించాడు. అదే ఖచ్చితముగా మనము చెప్పుచున్నది. వీరు దేవుని ఎన్నిక యొక్క రాజసంతానమై యున్నారు. ముందుగా నిర్ణయించబడిన

వారు, ముందుగా దేవునిచేత ఎరగబడినవారు, మరియు దేవుని యొక్క మనస్సులో మరియు దేవుని యొక్క తలంపులలో యున్నారు.

బహు తేటయైన భాషలో చెప్పాలంటే క్రీస్తు యొక్క నిజమైన వధువు నిత్యత్వమంతటి గుండా దేవునియొక్క మనసులో ఉండియున్నది. ఇంకను వారు జారీచేయబడిన ఋతువులో వారి హోదా వరకు వ్యక్తపరచబడి యుండలేదు. ప్రతి సభ్యుడు ముందుకు వస్తుండగా అది వ్యక్తపర్చబడినదై శరీరంలో దాని యొక్క స్థానము తీసుకుంటుంది. ఆవిధంగా ఈ వధువు అక్షరానుసారంగా పలుకబడిన మాట సంతానము యొక్క – వధువైయున్నది. ఆమె తన హోదాలో స్త్రీలింగముగా ఉన్నప్పటికి ఆమె ఇంకనూ క్రీస్తు యొక్క శరీరముగా పిలువబడినది. (1 కొరింథీ 12:11-31). అది ఎంతో తేటగా ఉన్నది. అదేమనగా ఆమె ఆయనతో ముందుగా నిర్ణయించబడి యున్నట్లుగా పిలువబడినది. అదే మూలము నుండి వచ్చినది, ఆయనతో నిత్యత్వమంతటా యుండియున్నది. మరియు ఇప్పుడు ఒకప్పుడు దేవుడు ఒకే సభ్యుడిగా, ప్రభువైన యేసుక్రీస్తుగా ప్రత్యక్షపర్చబడినట్టుగా ఆమె శరీరములో అనేక సభ్యులుగా ఇప్పుడు దేవుని ప్రత్యక్షపర్చుచున్నది.

అలాగైతే ఇప్పుడు, ఇక్కడ మనము ముగింపునకు వచ్చుచున్నాము. నిత్యమైన వాక్యము (దేవుడు) కుమారునిలో ప్రత్యక్షపరచబడినట్లుగా, దేవుని యొక్క సర్వ పరిపూర్ణత శరీరాకార ముగా యేసులో నివసించియున్నది. (కొలస్సీ 2:9) మరియు ఆ నిత్యుడైనవాడు తండ్రియై యుండి శరీరములో ప్రత్యక్షపర్చబడినవాడై, మరియు ఆ తరువాత కుమారుడని బిరుదు పొందియున్నాడు. మనము సైతము అలాగునే ఉన్నాము, ఆయన తలంపులలో నిత్యమైన వారమైయుండి మనయొక్క వంతులో అనేకమంది సభ్యులుగల పలుకబడిన మాటయొక్క సంతానముగా మరియున్నాము. శరీరములో ప్రత్యక్షపర్చబడినాము, మరియు ఆ నిత్యమైన తలంపులిప్పుడు శరీరముగా మనము పిలువబడినట్లుగా శరీరములో ప్రత్యక్షపరచబడినాము. తిరిగి పుట్టుట ద్వారా మనము విత్తనముగా మారలేదు. మనము విత్తనమై యున్నందుచేత తిరిగి పుట్టి యున్నాము. ఏలయనగా ఎన్నుకొనబడినవారు మాత్రమే తిరిగి జన్మించగలరు. మనము విత్తనమైయున్న కారణమున మనము బ్రతికింపబడ్డాము. అక్కడా అది విత్తనము కానప్పుడు బ్రతికించబడునది ఏమియు లేదు. దీనిని మనసులో జాగ్రత్తగా ఉంచుకొండి.

దానిని మీ మనసులో జాగ్రత్తగా ఉంచుకోండి. ఇప్పుడు తరువాత అడుగు తీసుకొందాం. విమోచించబడుట అనగా భావము తిరిగి వెనుకకు కొనుబడిచేయుట, అది అసలైన హక్కుదారునికి అది పునరుద్ధరించబడుతున్నది. దేవుడు, ఆయన మరణము ద్వారా, ఆయన రక్తమును కార్చి సొంతముగా తిరిగి కొనియున్నాడు పలుకబడినమాట యొక్క విత్తన వధువును ఆయన తిరిగి కొనియున్నాడు. "నా గొర్రెలు నా స్వరం వినను. (వాక్యము) మరియు అవి నన్ను వెంబడించును" (యోహాను 10:27) నీవు యెల్లప్పుడు ఒక గొర్రెవై యున్నావు. నీవు ఎన్నడూ ఒక పంది, లేక కుక్కగా యుండి గొర్రెగా. మారలేదు.. అది అసంభవమై యున్నది. ఏలయనగా ప్రతి జాతి దాని యొక్క జీవమును

ఉత్పత్తి చేస్తుంది. మరియు అక్కడ జాతిలో మార్పులేదు. మనము దేవుని యొక్క తలంపులలో ఉండి మరియు శరీరములో వ్యక్తపరచబడినట్లుగా, ఒక దినము వచ్చినపుడు అక్కడ మనము స్వరము వింటాము (వాక్యము), మరియూ ఆ సర్వమును వింటూ మన తండ్రి మనల్నిపిలుచుచున్నాడని జాగ్రత్త కలిగియుంటాము. మరియు మనము దేవునియొక్క కుమారులమని గుర్తిస్తాము. మనము ఆయన స్వరమును విని తప్పిపోయిన కుమారునివలె మొరపెడతాము, "ఓ నా తండ్రీ నన్ను రక్షించుము నేను నీ యొద్దకు వచ్చుచున్నాను". (లూకా 15:18-21).

ఒక దేవుని యొక్క కుమారుడు, అతడు ఒక కుమారుడైమున్నాడని గుర్తించకముందు, ఒక దీర్ఘకాలము దూరముగా వెళ్ళగలడు మరియు ఒక్కసారి ఒక "నిజమైన దేవుని యొక్క కుమారుడు, అత్మద్వారా దేవుని యొక్క కేక విన్నప్పుడు, అతడు కూడా? అతడు ఎవరో గుర్తించి, ఆ గొప్ప ప్రవక్త-పక్షిరాజు నొద్దకు పరుగెత్తి, ఆయనతో సదాకాలము పరలోకపు స్థలములలో కూర్చొంటాడు (ఎఫెసీ 2:6). (14)

అదిగో ఆ గొప్ప భూతద్దమునొద్ద నేను నిలబడియున్నాను.... అంతరిక్షములో నీవు నూట యిరవై మిలియన్ల వెలుగు సంవత్సరములను చూడగలవు. వారు అక్కడ తీసిన దాని చిత్రమును నేను చూసినపుడు, నేను అక్కడ ఆ స్థలములో నా ఎత్తి, నేనన్నాను. "నీవు ఎంత గొప్పవాడవు, నీవు ఎంత గొప్పవాడవు" మరియు

ఆగ్రహములలో ఒకటి ఎన్నడైనను తిరుకగమునుపు (హల్లెలూయ), యేసుక్రీస్తులో దేవుడు మనలను ఎన్నుకొనెను. ఇప్పుడు, నీవు ఎంత గొప్పవాడవు. అవునండి.

ప్రపంచమమనది అక్కడ లేనప్పుడు, ఒక గ్రహము అనునది అక్కడ లేనప్పుడు, సూర్యుడు. అక్కడ లేనప్పుడు, చంద్రుడు అక్కడ లేనప్పుడు, అక్కడ వెలుగు లేనప్పుడు, ఏమియూ అక్కడ లేనప్పుడు, ఇంకనూ అక్కడ అది దేవుడై యున్నాడు. దేవుడు మరియు ఆయన తలంపులు, దేవుని యొక్క నిత్యమైన తలంపులు, ముందు నిర్ణయము ద్వారా, ముందు జ్ఞానము ద్వారా నిన్ను ఎన్నుకొని యున్నాడు, నీవు భూమి మీదయుంటావని, అక్కడ పాపము యుంటుందని ఎరిగియున్నాడు.

ఎవరో అన్నారు, "అలాగైతే, పాపము ఎందుకు అక్కడ యున్నది?" అక్కడ ఎన్నడూ పాపము యుండకపోతే, ఆయన గుణలక్షణములు ఒక రక్షకుడిగా ఎన్నడూ యుండేది కాదు. అక్కడ ఒక పాపి యుండవలసి యున్నది, అప్పుడు ఆయన ఒక రక్షకుడిగా యుంటాడు. అక్కడ ఒక వ్యాధిగల మనిషి యుండవలసి యున్నది. అప్పుడు ఆయన ఒక స్వర్ణ వర్చేవాడుగా యుంటారు. ఆమెన్. అక్కడే నీవున్నావు. అది ఆ విధముగా యుండవలసిమున్నది. దానిని చూసి, దానిని ముందుగా నిర్ణయించినవాడు దేవుడై యున్నాడు. దయ్యము కనీసము అక్కడ పందెములో లేదు. ఓ, వాడు కేవలము రోడ్డుప్రక్కన యున్న మొద్దువలె, దేవునియొద్దకు ఆయన పిల్లలను తెచ్చుటకు దేవుడు వాడుకొన్నాడు. "అబ్బా, తండ్రీ", అని మొర్రపెట్టు చున్నాడు. ఆ దినమున దూతలు ఎలా పాడతారో ఆశ్చర్యము " కాదు. మనము విమోచనా గాథలను పాడుచున్నప్పుడు, దూతలు వారి తలలను వంచుతారు, మనము ఏమి మాట్లాడుచున్నామో వారికి తెలియదు. వారు ఎన్నడూ తప్పిపోలేదు; అది ఏమిటో వారికి తెలియదు. మనము ఎంత మంచి అనుభూతిని కలిగియుంటామో వారికి తెలియదు, ఒకప్పుడు మనము పాపులుగా యున్నామని, సరీక్షణ లేకుండా దేవునికి ఎలా దూరముగా యున్నామో, కనికరము లేకుండా, కుళ్ళిపోవుచున్న లోకములో దేవుడు లేకుండా, చనిపోవుచూ, దయ్యము యొక్క నరకమునకు వెళ్ళుచున్నాము; మరియు దేవుడు క్రిందికి వంగి, పైకి లేవనెత్తి, మనలను విమోచించి యున్నాడు. "మరియు ఇప్పుడు మనము, ఇప్పుడే దూతలు కంటిపైగా యున్నాము. (15)

కాబట్టి, నేను ఎల్లప్పుడు ఒక చిన్న నినాదము స్లొగన్ కలిగియున్నాను, దానిని “ నేను ఎలప్పుడు ప్రజలకు ఇస్తాను, ఇలా: జీవితములో మూడు కార్యములు చేయండి. మొదటిది సరియైన దానిని చెయ్యి అది దేవునికి నీ విధియైయున్నది. సరియైనదానిని ఆలోచించు; అది నీకు నీ యొక్క విధి, మరియు అప్పుడు నీవు తప్పక సరిగా బయటకు వస్తావు. అది ఖచ్చితముగా సత్యము. నీవు సరియైన దానిని చెయ్యి, మరియు సరియైన దానిని ఆలోచించు. నీవు సరిగ్గా వెళ్ళుచున్నంత వరకు, నీవు తప్పుగా వెళ్ళలేవు (సామెతలు 23:7) (16) ప్రభువా, మా అనేక బలహీనతలను క్షమించుము. ఏదీ తప్పుగా చేయుట మాకు ఇష్టములేదు. ప్రభువా దాని శరీరముగుండా మేము రోజు పొరపాట్లు చేస్తాము (యాకోబు - 3:1-2), కాబట్టి క్రీస్తులో మనము సజీవముగా యుండుటకు, మేమునూ సొంత తలంపులకు చావవలసి యున్నది. కాబట్టి మాలో మేము మృతులుగాను, ఆయనలో సజీవముగాను మమ్ముల నుంచుము. మా దేహములను ఆరీతిగా యుంచుము, మేము వెళ్ళినా, వచ్చినా, మేము ఏది చేసినా, మా ఆత్మ ఎంతో లోపరచబడినదై, క్రీస్తుయొక్క ప్రతిబింబమును ప్రజలు మాలో చూచుదురుగాక. (17)

Reference:
[1] "Jesus Christ The Same Yesterday And Forever" (55-0806), per. E-19
[2] "Why Are People So Tossed About" (56-9101), pg.17.
[3] "Paradox" (65-0117), par. 74-75.
[4] "God Hiding Himself in Simplicity" (63-0412E), par.347
[5] "Calling Jesus on the Scene" (63-0804E), par. 43.
[6] "Influence" (63-1114), par107.
17 "The Third Seal" (63-0320), par.97-105. [8] A Door in a Door" (63-0223),par. 184-185.
[9] "The Invasion of the Unites States (54-0509).par.116.
[10] "Having Conferences, (60-0608),par. E-33.
[11] "The Way Back (62-1123).par.E-38.
[12] TheUncertain Sound" (61-0429E), par.E-38.
[13] Jehovah Jirech (56-1209E), E-18-19.
[14] "Symmaean Church Age" CAB par. 149-150.
[15] "Questions & Answers" (59-1223),par.124-126.
[16] "The Door Inside the Door" (60-0711).par.3.
[17] "It was't so From the Begining" (62-0630B), par.E72.

Spiritual Building-Stone No. 34 (new 2015) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328

Schomberg, Germany, www.biblebelievers.de There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, read- ing material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P..Pin-521 230.
Cell: 96033 51718.

(First print: January 2016, 1000 Copies)